ఇ-జిల్లా మేనేజర్ పోస్టు పరీక్షకు 10 మంది హాజరు

ప్రజాశక్తి - బెలగాం

ఎలక్ట్రానిక్ జిల్లా మేనేజర్ ఉద్యోగానికి ఔట్సోర్సింగ్ పద్ధతిలో నియామకానికి రాత పరీక్ష నిర్వహించినట్లు డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్స్ అధికారి ఎ.సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రాత పరీక్షకు 10 మంది హాజరయ్యారు. ఈ పరీక్షలో ప్రతిభ చూపిన వారికి నియామక ఉత్తర్వులు జారీ చేస్తామని, నెలకు రూ.22,500 వేతనం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి ఆర్. ఉమామహేశ్వరరావు పరీక్ష నిర్వహణ పర్యవేక్షించారు.

అవగాహనతోనే మాదకద్రవ్యాల నియంత్రణ

ప్రజాశక్తి -పార్వతీపురం

మాదక ద్రవ్యాల నియంత్రణకు అవగాహన ప్రధామని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణే ధ్యేయం కావాలని అన్నారు. అన్ని విద్యా సంస్థల్లో పెద్ద ఎత్తున అవగాహన నిర్వహించాలన్నారు. విద్యా సంస్థల్లో ఉదయం జరిగే అసెంబ్లీ సమయంలో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల పట్ల ఐదు నిమిషాలు విద్యార్థులకు విధిగా తెలియ జేయాలని స్పష్టం చేశారు. ఇందులో 9, 10 తరగతుల విద్యార్థులు విధిగా భాగస్వామ్యం కావాలని ఆదేశించారు. జిల్లాలో డీ అడిక్షన్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బగాది జగన్నాథ రావును ఆదేశించారు. అటవీ ప్రాంతంలో గంజాయి తదితర ఎటువంటి మాదక ద్రవ్యాల పంటలు పండించకుండా నిఘా ఉంచాలని జిల్లా అటవీ అధికారి జివిపి ప్రసూనను ఆదేశించారు. వన సంరక్షణ సమితి సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలని చెప్పారు. పోలీస్, అటవీ శాఖ సంయుక్తంగా చెక్ పోస్టుల వద్ద తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఎస్‌పి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణపై ఎస్ఇబి పెద్ద ఎత్తున అవగాహన నిర్వహిస్తుందన్నారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి రవాణా అవుతున్నాయని చెప్పారు. జిల్లాలో మాదక ద్రవ్యాల ప్రభావం ప్రస్తుతం లేదని, యువతను సన్మార్గంలో నడిపించడానికి అవసరమైన అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. విద్యా సంస్థల సమీపాన మాదక ద్రవ్యాల విక్రయం, వినియోగం వంటి అంశాలుంటే సమాచారం అందించాలని ఆయన చెప్పారు. విద్యా సంస్థల టోల్ ఫ్రీ నెంబరు, ఇతర సమాచారంతో బోర్డులను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఆర్‌టిసి డ్రైవర్లు, కండక్టర్లకు తగిన అవగాహన కల్పించి అనుమానితులుంటే సమాచారం అందించేలా శిక్షణ ఇవ్వాలని ఆయన సూచించారు. డిఎఫ్ఒ జివిపి ప్రసూన మాట్లాడుతూ జిల్లాలో 74 బీట్లు ఉన్నాయని, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నారని చెప్పారు. సమావేశంలో డిఆర్ఒ జె.వెంకటరావు, ఎఎస్‌పి ఒ.దిలీప్ కిరణ్, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, ఎఎస్‌పి సునీల్ షరోన్, పాలకొండ డిఎస్పీ జివి కృష్ణా రావు,పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జంఝావతి ద్వారా సాగు నీరు అందించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్

జంఝావతి ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు డిమాండ్ చేశారు. మండలంలోని తాళ్లబురిడి, డి.ములగ మధ్య అసంపూర్తిగా ఉన్న జంఝావతి ఎగువ కాలువతో పాటు పరిసర ప్రాంతాల్లో వరి నాట్లు వేసిన పొలాలను సిపిఎం కార్యకర్తలు, నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షల కోట్లు ఖర్చుపెట్టి జంఝావతి కాలువ తవ్వి వాటిని అసంపూర్తిగా వదిలేయడంతో తాళ్లబురిడి పరిసర గ్రామాలకు సాగునీరు లేకుండా పాలకులు చేశారని విమర్శించారు. రైతులపై ఎంతో ప్రేమ ఉన్నదని చెబుతున్న పాలకులు జంఝావతి ప్రాజెక్టు నిర్మాణానికి ఒడిశాతో మాట్లాడి, 112 మంది నిర్వాసితుల సమస్యను పరిష్కారించగలిగితే ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని అన్నారు. రైతులకు నీరందిస్తామని హామీ ఇవ్వడం తప్ప ఈ ప్రాజెక్టు పూర్తికి ఏ చర్యలూ చేపట్టలేదని, దీనివల్ల ఈ గ్రామాల రైతులు వర్షంపై ఆధారపడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వరి నాట్లు వేస్తున్న రైతులతో మాట్లాడితే ఇప్పుడు పడిన అరకొర వర్షాలకు నాటు వేస్తున్నామని, పంట

జంఝావతి కాలువను పరిశీలిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, రైతులు

వస్తుందన్న నమ్మకం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే నీరందుతుందని తెలిపారు. డి.ములగ వద్ద వర్షపు నీరు పోవడానికి స్లూయిస్ నిర్మాణానికి 100 అడుగుల లోతు గొయ్యి తవ్వారు. దీని నిర్మాణం మరిచారని, చుట్టుప్రక్కల వర్షాకాలంలో పొలంలోకి వెళ్తే అందులో పడిపోయే పరిస్థితి రైతు పొట్నూరు అప్పలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి స్లూయిసి, ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి సాగునీరు అందించేందుకు నిధులు కేటాయించాలని, ఒడిశాతో మాట్లాడి నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని వేణు డిమాండ్ చేశారు. పరిశీలనలో సిపిఎం మండల నాయకులు పి.రాము, స్థానిక రైతులు బలగ తిరుపతి, బేత నాగభూషణం, చిట్టి శ్రీరాములు, లోకేష్ రాము తదితరులు పాల్గొన్నారు.

వరదలపై అప్రమత్తం

ప్రజాశక్తి - పార్వతీపురం

వరదల పై రాష్ట్ర ముఖ్య మంత్రి శుక్రవారం జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలు, వరదలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్య మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, జిల్లా ప్రధాన అగ్నిమాపక అధికారి కె. శ్రీను బాబు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కె యస్.ఎన్.రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకటేష్, జలవనరుల శాఖ ఇంజినీరింగ్ అధికారి ఆర్. అప్పల నాయుడు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

ప్రజాశక్తి కలెక్టరేట్

బడి ఈడు గల పిల్లలందరినీ బడిలో చేర్పించాలని, విద్యాహక్కు చట్టం ప్రకారం 6నుండి 14 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలందరినీ వయసుకు తగిన తరగతిలో బడిలో చేర్పించే బాధ్యత మనందరిదని డిఇఒ ఎన్.ప్రేమ్‌కుమార్ అన్నారు. జిల్లా ఓపెన్ స్కూల్ సమన్వయకర్త సిహెచ్. శ్రీనివాసరావు ఆధ్వర్యాన స్థానిక ప్రభుత్వ పాఠశాలలో శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత డిఇఒ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఓపెన్ స్కూల్ ద్వారా పొందిన ఉత్తీర్ణతా సర్టిఫికేట్లను అందించారు. ఈ కార్యక్రమంలో కొత్త ఎఐ సెంటర్లు కావాల్సిన వారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ఎఐ సెంటర్లలో తరగతులు క్రమమైన పద్ధతిలో జరగాలని, ఓపెన్ స్కూళ్లలో రాష్ట్రం విధించిన అడ్మిషన్ల లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. గత ఏడాది సంవత్సరాలలో ఫెయిల్ అయిన అభ్యర్థులందరూ ఎఐ సెంటర్ లను సంప్రదించి ఓపెన్ స్కూల్‌లో చేరాలని సూచించారు. కార్యక్రమంలో ఎఐ సమన్వయకర్తలు, సెక్టోరల్ అధికారులు, ఎంఇఒలు, ఓవిద్యార్థులు పాల్గొన్నారు.

గ్రీన్ పార్వతీపురం విజయవంతం చేయండి

ప్రజాశక్తి -పార్వతీపురం రూరల్

పట్టణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పరిసరాల్లో మొక్కలను నాటి గ్రీన్ ఆంధ్రా - గ్రీన్ పార్వతీపురం కార్యక్రమం విజయవంతం చేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. గ్రీన్ ఆంధ్రా - గ్రీన్ పార్వతీపురం కార్యక్రమం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వద్ద అటవీశాఖ శుక్రవారం నిర్వహించింది. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దంపతులు పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల ఆవశ్యకత ఉందన్నారు. మొక్కలు ఎక్కువగా నాటాలని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వాతావరణంలో విపరీతమైన మార్పులు వస్తున్నాయని తద్వారా భావితరాల మనుగడకు ముప్పు వాటిల్లుతుందని, ప్రకృతిని పరిరక్షించుకోవాలని తద్వారా వాతావరణ సమతౌల్యం వస్తుందని చెప్పారు. మొక్కలు నాటి పార్వతీపురం పట్టణాన్ని పచ్చదనానికి నిలయం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి జి.ఎ.పి.ప్రసూన, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.బి.వాగ్దేవి, తదితరులు పాల్గొన్నారు.

డోకిశీల గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాలలో...

మొక్కలు పెంచడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించి తద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని డోకిశీల గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరావు అన్నారు. శుక్రవారం ప్రపంచ

మొక్కలను నాటుతున్న కలెక్టర్ సతీమణి

పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలోనూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోకపోతే భావితరాలు ఇబ్బందులకు గురి అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంరక్షకుడు రమేష్, ఫిజికల్ డైరెక్టర్ మంతెన వాసు, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ నవీన్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్ సరుకుల తూకం పక్కాగా ఉండాలి : జెసి

ప్రజాశక్తి -పార్వతీపురం

రేషన్ సరుకుల తూకం పక్కాగా ఉండాలని సంయుక్త కలెక్టర్ ఆర్. గోవిందరావు శుక్రవారం ఒక ప్రకటనలో ఆదేశించారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుండి చౌక ధరల డీలర్లకు, డీలర్ల నుంచి రేషన్ కార్డుదారులకు అందే సరుకుల్లో ఎటువంటి తేడాలుండరాదని స్పష్టం చేశారు. జిల్లాలోని 8ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్ ఛార్జ్‌ల పరిధిలో ఉన్న రేషన్ షాప్‌లకు శత శాతం తూకంను రేషన్ షాప్ డీలర్ల సమక్షంలో తూకం వేసి రేషన్ షాప్ డీలర్ కు అప్పగించాలని, అదేవిధంగా రేషన్ షాప్ డీలర్లు సంబంధిత ఎ.డియు ఆపరేటర్లకు శత శాతం తూకంతో అప్పగించాలని సూచించారు. జిల్లాలో ఉన్న 196 ఎండియు ఆపరేటర్లు, ఎండియు సిబ్బంది సరైన తూకంతో వారికి కేటాయించిన బియ్యం కార్డుదారులకు అన్ని సరుకులు విధిగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఎండియు ఆపరేటర్లు ఏదో ఒక ప్రదేశంలో ఉండి పంపిణీ చేయకుండా కార్డుదారుల ఇంటి వద్దకు వెళ్లి సరుకులు పంపిణీ చేయాలని ఆయన స్పష్టం చేశారు. విఆర్ఒలు, సిఎస్‌డిటిలు సంబంధిత ప్రాంతాల్లో సంబంధిత ఎంఎల్ఎస్ పాయింట్ నుండి రేషన్ షాప్‌లకు, రేషన్ షాప్ నుండి ఎండియు కు సరైన తూకంతో సరుకులు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సార్టెక్స్, ఫోర్టీ ఫైడ్ బియ్యము పంపిణీ చేస్తుందని కార్డు దారులకు తెలియజేస్తూ వాటిలో ఉన్న పదార్థాలు - ఐరన్ , ఫోలిక్ ఆసిడ్, విటమిన్ బి12 అవశ్యకతను తెలియజేయాలని ఆయన సూచించారు. ఎం.ఎల్.ఎస్ స్థాయిలో గాని, రేషన్ షాప్ స్థాయిలో గాని, ఎం.డి.యు ఆపరేటర్స్ స్థాయిలో గాని తూనికలో తేడాలు గమనిస్తే టోల్ ఫ్రీ నంబరు - కాల్ సెంటర్ 1967కు పిర్యాధు చేయాలని ఆయన సూచించారు. అక్రమాలు, అవకతవకలు గుర్తిస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

పనుల జాబితా సిద్ధంగా ఉండాలి

ప్రజాశక్తి - పార్వతీపురం

ఉపాధి హామీ పిఎస్‌ఎన్‌యుఎల్ కల్పించేందుకు పనులు సిద్ధంగా (షెల్ఫ్ ఆఫ్ వర్క్స్) ఉండాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ అన్నారు. ఉపాధి హామీ, ఇతర పనులపై సంబంధిత అధికారులతో ఐటిడిఎ కార్యాలయంలో పిఒ శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనదారుల సంఖ్య పెంచాలన్నారు. ప్రతీ ఒక్కరికీ కనీస వేతనం రావాలని చెప్పారు. గృహ నిర్మాణంలో కనీసం 90 రోజుల పని దినాలు కల్పించాలని ఆదేశించారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తతం చేయాలని చెప్పారు. సామాజిక ఆడిట్ కార్యాచరణ ప్రణాళిక ఉండాలని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారి జె. శాంతీశ్వరరావు, డిఇఒ ఎన్.ప్రేమ కుమార్, డిడి కె.శ్రీనివాసరావు, ఉపాధి హామీ ఎపిడిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలు వెలిగించరా?

కౌన్సిల్ సమావేశంలో నిలదీసిన సభ్యులు

ప్రజాశక్తి - సాలూరు

పట్టణంలో గత కొంతకాలంగా విద్యుత్ దీపాలు వెలగడం లేదని, దీన్ని ఎప్పుడు పరిష్కరిస్తారని కౌన్సిలర్లు ప్రశ్నించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు పలు సమస్యలపై మాట్లాడారు. తొమ్మిదో వార్డు కౌన్సిలర్ గొర్లి జగన్మోహన్ రావు మాట్లాడుతూ గత కొంతకాలంగా పట్టణంలో వీధి దీపాలు వెలగడం లేదన్నారు. అసలే వర్షాకాలంలో విరివిగా వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని కోరారు. మున్సిపల్ ఎఇ సూరి నాయుడు మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. పట్టణంలో అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్లు వేసి పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లందరికీ నోటీసులు జారీ చేయాలని కౌన్సిలర్లు గిరిరఘు, రాపాక మాధవరావు కోరారు. 14,15 ఆర్థిక సంఘం నిధులతో పనులు చేయకుండా వదిలేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై చైర్ పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ మాట్లాడుతూ 14ఆర్థిక సంఘం నిధులు వెనక్కి పోయాయని, వాటి గురించి ఇప్పుడు ఎందుకు ప్రస్తావన అని ప్రశ్నించారు. 11వ వార్డులో నీటి సమస్య గురించి ఏడాదిగా చెపుతున్నానని కౌన్సిలర్ లింగాల దుర్గ చెప్పారు. వార్డు ప్రజలు తనను నిలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదో వార్డులో విద్యుత్ సమస్య ఎప్పుడు పరిష్కరిస్తారని కౌన్సిలర్ జి.వరప్రసాద్ ప్రశ్నించారు. 28వవార్డు కౌన్సిలర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణంలోని 14సచివాలయాల్లో 20మంది ఉద్యోగులు బదిలీపై వెళ్లిపోయారని, దీని వల్ల ఉన్న సిబ్బందిపై పని ఒత్తిడి పెరుగుతుందని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ హెచ్ శంకరరావు మాట్లాడుతూ సచివాలయాల్లో 19మంది

విద్యుత్ సమస్యపై అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్ జగన్మోహనరావు

ఉద్యోగులు బదిలీ అయ్యారని, ఐదుగురు ఉద్యోగులు విధుల్లో చేరారని చెప్పారు. 14ఖాళీలు వున్నాయని తెలిపారు. 29వ వార్డు కౌన్సిలర్ గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ పట్టణంలో దోమల బెడద ఎక్కువగా వుందని, ఫాగింగ్ చేస్తున్న దాఖలాల్లేవని చెప్పారు. ఒకే ఫాగింగ్ మిషన్ వుండడంతో ఫాగింగ్ వేగంగా జరగడం లేదని సిబ్బంది చెబుతున్నారని చెప్పారు. శానిటేషన్ అధికారి ఫకీర్ రాజు మాట్లాడుతూ నాలుగు ఫాగింగ్ మిషన్లు పని చేస్తున్నాయని, ఫాగింగ్, స్ప్రేయింగ్ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు జర్జాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు పరిశీలన

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్

అటవీ ఉత్పత్తుల ఆధారంగా పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఎంఎస్ఎం భారీ పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డివిఎస్సార్ మూర్తి అన్నారు. శుక్రవారం డోకిసీల పంచాయితీ డోకిశీల, అడారు, గోచెక్క, బుదురువాడ, గంగాపురం, పెదమరికి పంచాయతీలకు సంబంధించిన 866 మహిళా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో స్వయం సహాయక మహిళా బృందాలతో స్థానిక ఉత్పత్తులను వినియోగించుకుంటూ కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా బలపడాలని, డోకిశిల, గంగాపురంలో రూ.ఐదు కోట్లతో జీడి పిక్కల పరిశ్రమ ఏర్పాటుకు పరిశీలిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సెర్ప్ రాష్ట్రస్థాయి అధికారి ఈ సుధాకర్, డిఆర్‌డిఎ పిడి పి. కిరణ్ కుమార్, ఎపిడి వై సత్యం నాయుడు, డిపిఎం పి.ప్రవీణ్‌కుమార్, ఎపిఎం పి.సురేష్, మండల సమాఖ్య కార్యదర్శి వై.జగదీశ్వరి, సిసిలు, విఒఎలు పాల్గొన్నారు.

పార్వతీపురంలో జాతా పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఐద్వా నాయకులు

నేడు మహిళల పోరుయాత్ర రాష్ట్ర జాతా రాక

ప్రజాశక్తి - కలెక్టరేట్

హింసపై మహిళల పోరాటయాత్ర రాష్ట్ర జాత జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం శుక్రవారం పార్వతీపురంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మద్యం మత్తు పదార్థాలు నియంత్రిస్తానని ఎన్నికలు ముందు హామీ ఇచ్చిందని ఆ హామీ నెరవేకపోగా మద్యమే ఆదాయ వనరుగా ప్రభుత్వం చూస్తుందని అన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ హింస రోజురోజుకు పెరుగుతుందని, ఢిల్లీలో మహిళా మల్లయోధులు చేసిన ఆందోళన ఇందుకు నిదర్శనం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పట్ల హింసను అరికట్టే వరకు ఐద్వా పోరాటయాత్ర కొనసాగిస్తుందని అన్నారు. జిల్లాలో శనివారం పాలకొండ, పార్వతీపురం, సీతానగరం, సాలూరులో రాష్ట్ర జాతా వస్తుందని అన్నారు. ఈ జాతలో మహిళలు, అభ్యుదయవాదులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎం గౌరీ, జయలక్ష్మి, వి.ఇందిర, జి.తులసి తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ రూరల్: ఐద్వా ఆధ్వర్యంలో రాష్ట్ర జీపు యాత్ర జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.హిమప్రభ కోరారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ మహిళలపై రోజు రోజుకు హింస పెరుగు తున్నందున దీనిపై ఐద్వా పోరు చేస్తూ మహిళల్లో చైతన్యం నింపుతూ, ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలను తెలియజేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా శనివారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర వడమ రోడ్డులో గల శ్రీవాసవి తిరుమల కల్యాణ మండపంలో జరిగే సమావేశానికి అందరూ హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టి.మెరీనా, బి.శాంతకుమారి, యు.పద్మ, బి.రాజేశ్వరి, బి.అమరవెణి, జి.జెస్సీ భాయి, జి.శారద తదితరులు పాల్గొన్నారు.

సాలూరు రూరల్: మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న హింస పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఐద్వా ఆధ్వర్యాన జరుగుతున్న పోరుయాత్ర ప్రచార కరపత్రాన్ని ఐద్వా నాయకులు మామిడిపల్లిలో విడుదల చేశారు. ఈ పోరు యాత్ర ఆదివారం సాలూరు పట్టణానికి వస్తుందని, ఇందులో మహిళలంతా పాల్గొనాలని ఐద్వా నాయకులు ఎ.నారాయణమ్మ, ఎం.కుమారి, జానకి పిలుపునిచ్చారు.

బాధితుల నష్టపరిహారంపై దృష్టి : కలెక్టర్

ప్రజాశకిత - కలెక్టరేట్

వివిధ ఎస్.సి, ఎస్.టి కేసుల్లో బాధితుల నష్టపరిహారంపై దృష్టి సారించాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. జిల్లా ఎస్.సి, ఎస్.టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి కేసును పరిశీలించి వివరాలు అడిగారు. కేసుల విచారణ పక్కాగా నిర్వహించి త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 13 కేసులు వివిధ దశల్లో రూ.13 లక్షలు నష్టపరిహారంగా మంజూరు చేసినట్టు తెలిపారు. సమావేశంలో ఎస్‌పి విక్రాంత్ పాటిల్, జెసి ఆర్.గోవిందరావు, డిఆర్ఒ జె.వెంకట రావు, ఎఎస్‌పి ఒ.దిలీప్ కిరణ్, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, ఎఎస్‌పి సునీల్ షరోన్, పాలకొండ డిఎస్పీ జివి కృష్ణా రావు, జిల్లా ప్రధాన అగ్నిమాపక అధికారి కె. శ్రీనుబాబు, జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికారిత అధికారి ఎం.డి.గయజుద్దీన్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం. దేవుళ్ల నాయక్, కమిటీ సభ్యులు జి.చంద్రయ్య, డి. శ్రీనివాస రావు, వేణు గోపాల రావు, జి. తిరుపతి రావు, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఎంపిటిసి మృతి

ప్రజాశక్తి - కురుపాం

మండలంలో జి.శివడ సెగ్మెంట్ చెందిన వైసిపి ఎంపిటిసి సభ్యులు మీనక అయోధ్య అనారోగ్యంతో బాధపడుతూ తన స్వగ్రామమైన మడ్డుగూడలో తన ఇంటి వద్ద శుక్రవారం మృతి చెందారు. ఆయనకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈయన జి.శివడ పంచాయతీకు రెండుసార్లు సర్పంచ్‌గా, రెండుసార్లు ఎంపీటీసీగా పనిచేస్తూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగినవాడుగా మంచి వ్యక్తిగా అందరి మన్ననలు పొందారు. అయోధ్య మృతితో జి.శివడలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే పి.పుష్ప శ్రీవాణి, స్థానిక సర్పంచ్ బి.మిన్నారావు, ఎంపిటిసి సభ్యులు శెట్టి పద్మావతి, జడ్పిటిసి జి. సుజాత, జిల్లా కోప్షన్ సభ్యులు షేక్‌నిషార్, వైసిపి గ్రీవెన్స్ జిల్లా అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జిలాని, మండల కన్వీనర్ ఐ గౌరీ శంకర్, స్థానిక వైసీపీ సీనియర్ నాయకుడు గురుబిల్లి రాజారావు, వైసీపీ ఎంపీటీసీలు, సర్పంచులు నాయకులు కార్యకర్తలు తీవ్ర సంతాపం తెలిపారు.

పార్వతీపురం డివిజన్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న విద్యుత్ ఉద్యోగులు, అధికారులు

సమస్యల పరిష్కారం కోరుతూ...

విద్యుత్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని స్థానిక డివిజన్ ఆఫీస్ ప్రాంగణంలో విద్యుత్ ఉద్యోగుల జెఎసి ఆధ్వర్యంలో శుక్రవారం భోజన విరామ సమయంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఎనర్జీఅసిస్టెంట్ గ్రేడ్-2 జెఎల్ఎంలను రెగ్యులర్ చేసి, కారుణ్య నియామకాలు చేపట్టాలని, ఇపిఎఫ్ నుంచి జిపిఎఫ్‌గా మార్చాలని, పెండింగ్‌లో ఉన్న డిఎలు ఇవ్వాలని, ఏకసభ్య కమిషన్ సిఫార్సును రద్దుచేసి ఒకే మాస్టర్ స్కేల్ ఇవ్వాలని, ఉద్యోగులను, సామగ్రిని సమకూర్చిన తర్వాతే ఎస్ఒపి నిబంధనలు అమలు చేయాలని, పూర్తి వైద్య సదుపాయం అందించాలని, కొత్త విధివిధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కొత్త పోస్టులు మంజూరు చేయాలని, 2022 పిఆర్‌సిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎంప్లాయిస్, తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ: స్థానిక డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన దశల వారీ ఆందోళనలో భాగంగా మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉద్యోగులు.జీవరత్నం, రమణమూర్తి ఆధ్వర్యాన జరిగాయి. ఈ కార్యక్రమానికి పాలకొండ డివిజన్ ఇఇ టి.గోపాలకృష్ణమూర్తి, డిఇ మోహన్‌చక్రవర్తి, ఎఎఒలు, జెఎఒలు, ఎఇలు, జెఇలు, డివిజన్ లోని అన్ని కార్మిక సంఘాల, అసోసియేషన్ల నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి - వీరఘట్టం

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ కోదండరామ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అర్హులకు మంజూరైన వివిధ రకాలైన ధ్రువ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పి గౌరమ్మ, ఎంపిపి డి.వెంకటరమణనాయుడు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కర్రి లీలాప్రసాదరావు, తహశీల్దార్ సిహెచ్ సత్యనారాయణ, ఎంపిడిఒ బిజె ప్రసాద్, ఇఒపిఆర్‌డి వి.రామచంద్రరావు, పిఎసిఎస్ డైరెక్టర్ భోగి మాణిక్య చంద్రశేఖర్, ఎఎంసి డైరెక్టర్ ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు డి.లలితకుమార్, నాయీ బ్రాహ్మణ డైరెక్టర్ బి.లక్ష్మీనారాయణ, ఎస్.రంజిత్‌కుమార్, సుహాస్‌కుమార్, కె.ప్రేమభూషణ రావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : మండలంలోని మారుమూల ప్రాంతమైన మండ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ హైమావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అనేది ఎంపిడిఒ సాల్మన్‌రాజు అడిగి తెలుసుకున్నారు. అర్హులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాజేంద్ర, వైసిపి నాయకులు పత్తిక బీసు, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురంటౌన్ : పట్టణంలోని కొత్తవలసలో 8,9 వార్డు సచివాలయాల పరిధిలో 15, 16, 17, 18 వార్డులకు చెందిన ప్రజలకు మునిసిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు ఆధ్వర్యంలో బంగారమ్మ కాలనీ ప్రాంతంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు హాజరై సుమారుగా 600 మందికి ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బి.గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, యిందుపూరు గున్నేశ్వరరావు, ఫ్లోర్ లీడర్ మరడాన రవికుమార్, స్థానిక వార్డుల కౌన్సిలర్లు సంఘంరెడ్డి లక్ష్మీప్రసాద్, చీకటి అనురాధ, నిమ్మకాయల సుధీర్, ఎస్.లావణ్య, పి.జయంతి, వి.నేతాజీ, జెసిఎస్ కన్వీనర్ జి.మాధవరావు, కో ఆప్షన్ సభ్యులు ఎం.వెంకట్రావు, కన్వీనర్లు గోళ్ల పద్మావతి, గోగు గాయత్రి, బోను ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కురుపాం : రాష్ట్రంలో జగనన్న సురక్ష కార్యక్రమంతో నూతన అధ్యాయానికి నాంది పలికిందని మండల కన్వీనర్ ఐ. గౌరీ శంకర్ అన్నారు.శుక్రవారం మండలంలోని మొండెంఖల్ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అర్హులైన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఆర్.రమేష్ కుమార్, వైస్ ఎంపిపి రంగారావు,

వీరఘట్టం : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విక్రాంత్

ఎంపిటిసి సభ్యులు వి.విద్యారాణి, మాజీ ఎంపిపి అనిమా ఇందిరా కుమారి, పంచాయతీ కార్యదర్శి వై. వెంకట నాయుడు, వైసీపీ నాయకులు ఐ.రామకష్ణ, సచివాలయ సిబ్బంది. వాలంటీర్లు పాల్గొన్నారు.

సీతానగరం : మండలంలోని కె.వెంకటాపురం సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి సభ్యులు ఎం.బాబ్జి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా 11 రకాల సేవలను ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అక్కడికక్కడే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బి.రమణమ్మ, ఎంపిడిఒ శ్రీరాములునాయుడు, ఎంపిడిఒ ఎంఎస్ఎల్ ప్రసాద్, ఇఒపిఆర్‌డి కెకె వర్మ, సర్పంచ్ బుడితి శ్రీనివాసరావు, కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు

బూస్టర్ పంప్‌హౌస్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ రామప్పలనాయుడు

శుద్ధ జలాలను సరఫరా చేయాలి

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

పట్టణ ప్రజలకు శుద్ధ జలాలను సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు ఇంజనీరింగ్ అధికారి జి.ఆనందకు సూచించారు. శుక్రవారం ఎఇతో కలిసి కొత్తవలస శివారులో రాళ్లగెడ్డ వద్ద పట్టణానికి తాగు నీటిని సరఫరా చేసే బూస్టర్ పంప్ హౌస్‌ను సందర్శించారు. బూస్టర్ పంప్ హౌస్‌లో పనిచేస్తున్న మోటార్ల పనితీరును, విద్యుత్ సరఫరా సమయాలను కమిషనర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎఇతో మాట్లాడుతూ ఇటీవల పట్టణంలోని కొన్ని రోజులుగా కుళాయిల ద్వారా రంగు మారిన తాగునీరు సరఫరా జరుగుతున్న దృష్ట్యా పలు పత్రికల్లో కథనాలు వచ్చాయని, దీనిపై స్థానిక ఎమ్మెల్యేతో, పాటు పాలక వర్గ కౌన్సిల్ సభ్యులు అసహనం వ్యక్తం చేస్తూ శుద్ధజలాలు పంపిణీ చర్యలు చేపట్టాలని సూచించారని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని తోటపల్లి పంప్ హౌస్ ద్వారా సరఫరా జరిగే తాగునీటిని బూస్టర్ పంపు హౌస్ వద్ద కొంత సమయం శుద్ధి చేసి పట్టణ ప్రజలకు శుద్ధ జలాల సరఫరాకు చర్యలు చేపట్టాలని సూచించారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి జాకబ్ దయానంద్

క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి - సీతంపేట

వ్యాయామం, క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసన ఉంటుందని ఐటిడిఎ స్పోర్ట్స్ ఇన్‌ఛార్జ్ ఎన్.జాకబ్ దయానంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గిరిజన బాలుర గురుకుల కళాశాలలో స్పోర్ట్స్ గేమ్స్ వ్యాయామం గురించి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల పక్కనే ఉన్న గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంను విద్యార్థులు ఉపయోగించుకొని క్రీడల్లో జాతీయ స్థాయికి రాణించాలని ఇలాంటి స్టేడియం మీకు దగ్గరలో ఉండడం గొప్ప విషయమని దీని వినియోగించుకోవాలని కోరారు. బాస్కెట్బాల్, వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటెన్, ఖోఖో తదితర ఆటలపై తర్ఫీదు కూడా ఇస్తున్నామని తెలిపారు. దీంతో పాటు వ్యాయామం ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ నాగభూషణరావు, పిడి లక్ష్మణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఎమ్మెస్సార్ సభ్యులు

ఉచితంగా జీడి మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి - మక్కువ

మండలంలోని వెంకట భైరిపురంలో నివసిస్తున్న యానాది కుటుంబీకులకు ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచితంగా జీడి మొక్కలను స్థానిక సర్పంచ్ మరడ వెంకటరత్నం చేతులు మీదుగా అందజేశారు. శుక్రవారం ఎమ్మెస్సార్ ఫౌండేషన్ అధ్యక్షులు మరడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 24 యానాదులు (గిరిజన) కుటుంబాలకు 300 జీడి మామిడి మొక్కలు అందజేశారు. పోడు వ్యవసాయానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. అలాగే ప్రకృతిని పరిరక్షించేందుకు తనవంతు గ్రామంలో ఎవరైనా మొక్కలు పెంచడానికి ఆసక్తి చూపించినట్లయితే ఆదాయం, ఆరోగ్యం ఇచ్చే పండ్లు మొక్కలు ఇవ్వడానికి సిద్ధంగా వున్నామని శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - సీతంపేట

ఏజెన్సీలో ప్రతి గ్రామానికి రోడ్లు వేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే వి.కళావతి అన్నారు. మండలంలోని కోతాం పంచాయతీ ముత్యాలు జంక్షన్ నుండి కోతాం గ్రామం వరకు రోడ్డు పనులకు శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రోడ్డు లేక అవస్థలు పడుతున్న కోతాం పంచాయితీ పరిసర ప్రాంతాల ప్రజలకు రూ.1.5 కోట్లుతో రోడ్డు రోడ్డు నిర్మాణం కోసం ఎన్నో ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం, విద్య, వైద్యం, రోడ్లు అభివద్ధికై నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమములో ఎంపిపి బిడ్డిక ఆదినారాయణ, జెడ్పీటీసీ ప్రతినిధి సవర రాము, పాలకొండ ఎఎంసి చైర్మన్ హిమరక మోహన్ రావు, స్థానిక సర్పంచులు సవర బంగారమ్మ, సవర రాజయ్య, సవర చిరంజీవి, సవర సిమ్మయ్య, ఎంపిటిసి సభ్యులు సవర ఆదమ్మ, నిమ్మక గణేష్, నిమ్మక హరిప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేత్ర శస్త్ర చికిత్సలకు వృద్ధుల తరలింపు

ప్రజాశక్తి - కురుపాం

డాక్టర్ వైఎస్ఆర్ అవ్వా తాత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల సచివాలయాల పరిధిలో గల గ్రామాల్లో గతంలో నిర్వహించిన వైద్యశిబిరాల్లో ఇప్పటి వరకు నిర్వహించిన నేత్ర పరీక్షల్లో కేటరాక్ట్(అంతర కుసుమం) టేరిజియం (కొయ్యకండ) ఉన్న వారిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం శుక్రవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి పుష్ప గిరి కంటి ఆసుపత్రికి 30 మందిని తరలించినట్లు మన్యం జిల్లా కంటి వెలుగుసెల్ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరందరికీ ఉచిత రవాణా, వసతి, భోజనం, కళ్ళ జోళ్లు, మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కంటి వైద్య సహాయకులు శైలజ, మల్లిక, ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి - కురుపాం

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారి కె.చంద్రబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ పోస్ట్ మెట్రిక్ వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు వండుతున్న వంటలను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డెన్‌తో మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారంగా నాణ్యమైన భోజనాన్ని అందించాలని వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎటిడబ్ల్యు చంద్రబాబు

అధినేత నిర్ణయమే శిరోధార్యం

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్

టిడిపి అధినేత చంద్రబాబు నిర్ణయమే తనకు శిరోధార్యమని మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మార్పు విషయమై ఆయన శుక్రవారం తన స్వగృహం కృష్ణపల్లిలో స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న తను, యర్రా కృష్ణమూర్తి స్ఫూర్తితో రాజకీయ రంగంలో సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయి తనకు పార్టీ కల్పించిందని, పార్టీ అధికారంలోకి రావడానికి పార్టీ అధినాయకుడు చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తనకు సమ్మతమేనని, ఎప్పటిలాగే రాజకీయాల్లో ఉంటూ పార్టీలోనే కొనసాగుతూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని అన్నారు. నేటి రాజకీయ పరిస్థితుల్లో ఎన్నికల్లో నిలబడేందుకు ధనమే ప్రాధాన్యత గా చూస్తే పేద దళిత వర్గానికి చెందిన తనలాంటి నాయకులు ఆ విషయంలో ఎప్పటికీ వెనకబడే ఉంటారని అన్నారు. తన సేవలను గుర్తించి పార్టీ భవిష్యత్తులో ఎలాంటి బాధ్యతలు అప్పజెప్పినా శక్తివంచన లేకుండా ఎప్పటిలాగే కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు నాయకులు బలగ బలరాంనాయుడు, స్వామి నాయుడు, కె.ప్రసాదు, శంకరరావు, గణేష్, కల్కి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి - పాచిపెంట

స్థానిక గిరిజన బాలికల సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థినిల తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్య పరిష్కరించాలని సిఐటియు, గిరిజన సంఘం డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆ పాఠశాలకు నాయకులు కోరాడ ఈశ్వరరావు, ఎస్.ఎండయ్య వెళ్లి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ మాట్లాడుతూ స్థానిక గిరిజన బాలికల సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సుమారు 320 మందికి పైగా విద్యార్థులు ఉన్నారన్నారు. వీరికి ఆరు నెలలుగా తాగు, వాడుక నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వేసిన ఒకే ఒక్క బోరుకు మోటారు నీరందక, ట్యాంక్‌లో నీరు లేక గ్రౌండ్ వాటర్ లేక పిల్లలంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అయినా అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థినిలు స్నానం చేయాలంటే బోరు నీరు తోడుకొని బాత్రూంకు వెళ్లాలని, భోజన అనంతరం ప్లేట్లు కడుక్కోవాలి ఇటువంటి

బోరు వద్ద ప్లేట్లు శుభ్రం చేస్తున్న బాలికలు

పరిస్థితుల్లో ఒక్క బోరింగ్ ఏ విధంగా సరిపోతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఐటిడిఎ పిఒ స్పందించి తక్షణమే వసతిగృహంలో తాగునీటి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని, లేకుంటే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పరిసరాల శుభ్రత సామాజిక బాధ్యత

ప్రజాశక్తి పార్వతీపురం రూరల్

పరిసరాల్లో దోమల ఆవాసాల నియంత్రణకు చర్యలు చేపట్టడం ద్వారా కాలానుగుణ వ్యాధులను నివారించవచ్చని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన బాలగుడబలో వైద్య సిబ్బంది నిర్వహించిన డ్రైడే కార్యక్రమాలను పరిశీలించారు. ఇంటి ఆవాసాల్లో ఉపయోగంలో లేని కుండీలు, పాడైన వస్తువుల్లో ఉన్న నీటి నిల్వల తొలగింపును పరిశీలించారు. అనంతరం స్థానికులతో డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో దోమల ఆవాసాలున్న నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని, ముఖ్యంగా వర్షాకాలం కావడం వల్ల పరిసరాల్లో మరింత నీరు చేరి నిల్వ ఉండడం వల్ల అవి దోమలు పుట్టడానికి ఆవాసాలుగా మారతాయని తద్వారా మలేరియా, డెంగీ మొదలగు సీజనల్ వ్యాధులు ప్రబలతాయని అన్నారు. కావున ముందస్తు చర్యలు, జాగ్రతలు తప్పనిసరి అని అన్నారు. ఎవరైనా జ్వర లక్షణాలతో ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. గ్రామంలో జ్వర నిర్ధారణ పరీక్షలు, మందులు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం స్థానికంగా నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను సందర్శించి రికార్డుల్లో ఆరోగ్య తనిఖీలు, పరీక్షలు వివరాలు పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి.శ్రీకాంత్, సూపర్‌వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది జగదీష్, రామలక్ష్మి , ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ట్యాబ్‌ల వినియోగంపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి - వీరఘట్టం

విద్యార్థులకు పంపిణీ చేసిన ట్యాబుల వినియోగంపై దృష్టి పెట్టాలని ఎఎంఒలు బి.రామకృష్ణ, వాన దేవిశ్రీ సిఆర్‌పిలను ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో పాలకొండ నియోజకవర్గం పరిధిలోని సిఆర్‌పిలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బైజూస్ ఆధారంగా పంపిణీ చేసిన ట్యాబ్‌లకు లాక్‌లు పడ్డాయా? వినియోగించడం లేదా? ఇతరత్రాంగా పనిచేయటం లేదా ? అనే అంశంపై సిఆర్‌పిలను ప్రశ్నించారు. సమావేశంలో ఎంఇఒలు గౌరి నాయుడు, ఆనందరావు, పలువురు సిఆర్‌పిలు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండలంలోని దుడ్డుఖల్లు పంచాయతీని ఆనుకొని ఉన్న కంబగూడ నుండి జోగుపురం గ్రామాన్ని ఆదివాసి వికాస్ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి పువ్వల సత్యనారాయణ శుక్రవారం పర్యటించారు. గ్రామానికి ఆరు కిలోమీటర్ల దూరంలో రహదారి లేకపోవడంతో గిరిజనులకు విద్య, వైద్యం, తాగునీరు వంటి కనీస వసతులు అందుబాటులో లేవని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన గిరిజనుల తలరాతలు మారడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామానికి రహదారి, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన కోరారు.

రైతులు శ్రమదానం చేస్తున్న కాలువ పనులను పరిశీలిస్తున్న భూదేవి

రైతులకు ఉపాధి హామీ ఏదీ?

ప్రజాశక్తి - సీతంపేట

ఉపాధిహామీ పనులు వల్ల రైతులకు ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని టిడిపి నాయకులు పడాల భూదేవి అన్నారు. శుక్రవారం దేవనాపురం పరిధిలో గల సాగునీటి కాలువ పూడికతో నిండిన కారణంగా నీరు సాగునీరందడంలేదు. దీంతో ఆయకట్టు రైతులంతా శ్రమదానంగా పూడికతీత పనులు చేపట్టడాన్ని పరిశీలించిన భూదేవి రైతులతో మాట్లాడారు. వెంటనే ఉపాధి హామీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడగా పనులు మంజూరైనా మస్తరు సీటు రావకపోవడం వల్ల పనులు చేయలేకపోతున్నామని తెలిపారు. అయితే రైతులకు ఉపయోగపడేలా పనులు చేయాలని, జూన్‌లో చేయాల్సిన పనులు ఇప్పటికీ చేయకపోవడం అధికారయంత్రం లోపమని విమర్శించారు. పాలకుల మాటలు నీటిమూటలే అన్న చందంగా ఉందన్నారు. కాలువ పనులు చేస్తుండగా సవర సుంభరు అనే రైతు పాముకాటు కు గురయ్యాడని గుర్తు చేశారు. వర్షకాలం కావడంతో కాలువలో గడ్డి, తుప్పలతో నిండిపోవడంతో పాములు చేరాయని, సకాలంలో పనులు పూర్తి చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలని కోరారు. ఆమె రైతులు సవర నర్రయ్య, బోగేష్, తోటయ్య, బంగారు, తదితరులు ఉన్నారు.

చినబొండపల్లిలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

మండలంలోని చినబొండపల్లిలో శుక్రవారం సర్పంచ్ గండి శంకర్రావు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు నిర్వహించారు. సాయిరాం గుడి, స్మశాన వాటిక రోడ్‌లో ఉన్న పెంట కుప్పలను తొలగించి, బ్లీచింగ్ వేయించారు. వర్షాకాలంలో గ్రామంలో పారిశుద్ధ్యం నెలకొనకుండా చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు.

ఇంటింటి జ్వరాల సర్వే పరిశీలన

ప్రజాశక్తి -సీతానగరం

మండలంలోని లక్ష్మీపురం గ్రామ సచివాలయ పరిధిలో గల గ్రామంలో జ్వరాలపై ఇంటింటి సర్వేను పరిశీలించిన మలేరియా జిల్లా అధికారి శ్యామ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం నీటి నిల్వలు, కాలువలను, పూడికతీతలు చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై సర్వేలు నిర్వహణను పరిశీలించామన్నారు. కార్యక్రమంలో ఎఎంఒ సూర్యనారాయణ, హెచ్ఎస్ గోపాలరావు, ఎంఎల్ఎంఎల్ హెచ్‌పి కె.హరిప్రియ, హెల్త్ అసిస్టెంట్ కె.వెంకటేష్, ఎఎన్ఎం బి.రమాదేవి ఆశా కార్యకర్త టి రమాదేవి పాల్గొన్నారు.

జ్వరాలపై అప్రమత్తంగుండి

సీతంపేట : ఏజెన్సీలో కురుస్తున్న వర్షాలపై వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ కొండపల్లి సత్యం అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం గ్రామాల్లో నిర్వహించాలన్నారు. జ్వరాలు రాకుండా చూడాలని చెప్పారు. సిబ్బంది ద్వారా సమాచారం తీసుకొని గ్రామాల్లో వైద్య సేవలు రోగులకు సకాలంలో అందించాలన్నారు. ఈ సందర్భంగా వైద్యులు సూచనలు, సలహాలు ఇచ్చారు. వైద్యాధికారులు రవీంద్ర కుమార్, సాయి చరణ్, భాను ప్రతాప్, సత్యవేణి, చాందిని తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తం

వీరఘట్టం : ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, వీటిని దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ జిజె

సీతానగరం : జ్వరపీడితరాలి నుంచి రక్త నమూనా సేకరిస్తున్న వైద్య సిబ్బంది

ప్రసాద్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైద్య, పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. క్రమం తప్పకుండా ప్రతిరోజు ఇళ్లకు వెళ్లి ఫీవర్ సర్వే చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి పెట్టాలన్నారు. అలాగే క్లోరినేషన్, ఫాగింగ్ విధిగా చేయాలన్నారు. గ్రామాల్లో గర్భిణీలకు స్టేజిలు వారీగా పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. విటమిన్లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఫీవర్ సర్వే వివరాలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. డెంగీ, మలేరియా వ్యాధులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వీరఘట్టం, బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు పి.ఉమామహేశ్వరి, నితీష, ఇఒపిఆర్‌డి వి.రామచంద్రరావు, సచివాలయ కార్యదర్శులు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

మలేరియా నివారణకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

ఏజెన్సీ ప్రాంతంలో మలేరియా నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు గుమ్మ లక్ష్మీపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి మోహన్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఏటా వర్షాకాలంలో మలేరియా జ్వరాలు నమోదవుతున్నాయని చెప్పారు. కురుస్తున్న వర్షాలతో మలేరియా దోమలు వ్యాప్తి చెంది కాటు వేయడం వల్ల మలేరియా జ్వరం వస్తుందని తెలిపారు. నీటి నిల్వ, కొబ్బరి బొండాలు, రబ్బరు టైర్లు వద్ద మలేరియా దోమలు వ్యాప్తి ఎక్కువగా ఉంటుందన్నారు. జనవరి నుంచి ఇప్పటి వరకు 39మలేరియా కేసులు నమోదైనట్లు చెప్పారు. తాడికొండ, మొండెంఖల్లు, నీలకంతాపురం పిహెచ్‌సిల పరిధిలో ఎక్కువ శాతం మలేరియా జ్వరాలు నమోదవుతున్న 39 గ్రామాల్లో ఎసిఎం 5శాతం పిచికారీ చేస్తున్నట్లు తెలిపారు. రెండో విడత ఎసిఎం పిచికారీ చేపడుతున్నట్లు తెలిపారు. వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కాచివడపోసిన నీటిని తాగాలని సూచించారు. ప్రభుత్వం పంపిణీ చేసిన దోమతెరలు వినియోగించాలని, దోమకాటు నుంచి రక్షణ పొందాలని కోరారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గిరిజన గ్రామాల్లో స్ప్రేయింగ్

సీతంపేట : మండలంలోని వెంకటగూడ, మల్లికాలనీ, కుసిమి గ్రామాల్లో మలేరియా సబ్ యూనిట్ అధికారి మోహన్‌రావు స్ప్రేయింగ్ నిర్వహించారు. దోమలు నివారణకు స్ప్రేయింగ్ అవసరమని తెలిపారు. అనంతరం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. సీతంపేట బాలుర గురుకుల పాఠశాలలో దోనుబాయి ప్రాథమిక కేంద్ర వైద్య అధికారి భాను ప్రతాప్ విద్యార్థులకు వైద్యపరీక్షలు చేశారు. విద్యార్థుల రక్తపూతలు సేకరించారు. సూచనలు, సలహాలు ఇచ్చారు. వర్షాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు

శ్రీనివాసరావు కుటుంబానికి అండగా ఉంటాం

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలోని కొట్టుగుమ్మడ గ్రామానికి చెందిన ఇన్చార్జి జెఎల్ఎం జి.శ్రీనివాసరావు ఈనెల 24న విద్యుత్‌షాక్‌కు గురైన విషయం పాఠకులకు తెలిసిందే. శుక్రవారం మండలం కిమ్మి సచివాలయం పరిధిలోని కిమ్మి, కొట్టుగుమ్మడ, గడగమ్మ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో ట్రాన్స్కో కార్యాలయానికి చేరుకొని శ్రీనివాసరావు సమస్యను పరిష్కరించాలని ట్రాన్స్కో అధికారుల వద్ద విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో డిఇ టిజికె మూర్తి, ఎడి ఎస్.మోహనచక్రవర్తి, ఎఇ డి.బాలాజీ, ఎస్ఐ ఎం.వెంకట రమణ, గ్రామ పెద్దలు ఉదయాన ఉదయభాస్కర్, ఎస్ శ్రీహరి, తాతబాబు, తదితరులు సమావేశమై శ్రీనివాసరావు కుటుంబానికి ఉద్యోగం, మందులకైన ఖర్చులన్నీ ఆర్థికంగా భరోసా ఇవ్వాలని గ్రామస్తులు అధికారులకు విన్నవించారు. ఇందుకు అన్ని విధాలా ఆదుకుంటామని ట్రాన్స్కో అధికారులు హామీ ఇచ్చారు. కుటుంబానికి ఏ విధమైన లోటురానీయమని అధికారులు స్పష్టం చేశారు. దీంతో గ్రామస్తులు శాంతించారు.

లేగ దూడల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి - సీతానగరం

లేగ దూడల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి ఎం.దామోదరం అన్నారు. మండలంలోని నిడగల్లులో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు లేగదూడల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఆరోగ్య పరిరక్షణ పోషక ఆహారం ఉంటే అంశాలపై అవగాహన కల్పించారు లేకపోతే సంరక్షణ బాగుంటే రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందాడన్నారు. డిఎహెచ్ఒ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పాడి ఉత్పత్తిని పెంచేందుకు రైతులు ఇటువంటి ప్రదర్శనలో పాల్గొంటే మంచి అవగాహన వస్తుందన్నారు. కార్యక్రమంలో పశు సంవర్ధ అసిస్టెంట్ డైరెక్టర్ కె ప్రసాదరావు, సిహెచ్ దీనికుమార్, వైద్యాధికారి ఎస్.రామారావుతో పాటు పశు శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గిరిజన పంచాయతీల్లో భవిష్యత్తు గ్యారెంటీ

ప్రజాశక్తి - సీతంపేట

భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి యాత్ర శుక్రవారం హడ్డుబంగి, సోమగండి పంచాయతీల్లో నిర్వహించారు. టిడిపి మేనిఫెస్టో ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని మహాశక్తి ప్రచారకర్త తోయక సంధ్యారాణి అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి యాత్ర మహిళ నేతలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఆమె స్థానిక మహిళలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో2024 టిడిపి ప్రభుత్వం వస్తేనే మన సమస్యలు పరిష్కరించుకోగలమని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఎస్‌టి సెల్ రాష్ట్రకార్యదర్శి బిడ్డిక చంద్రావు యూనిట్ ఇంచార్జ్ బిడ్డిక ప్రవీణ్ సాయి సోను, ఎస్సీ సెల్ అధ్యక్షులు గంట సుధా, ఎంపిటిసి సభ్యులు ఆరిక సువర్ణ, సర్పంచ్ బిడ్డిక సుజాత, నిమ్మక రోజా, నిమ్మక దమయంతి, పత్తిక భారతి సుహాసిని, ఊయిక శిరీష, సరిత, కుండంగి సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సాలూరు

మండలంలోని జీగిరాం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి రూరల్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జీగిరాంకు చెందిన ఉంగరాల రాము సైకిల్‌పై వస్తుండగా, ఎదురుగా బీహార్‌కు చెందిన హెచ్‌పి గ్యాస్ ట్యాంకరు ఢీకొంది. దీంతో రాము అక్కడికక్కడే మృతి చెందాడు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

120 లీటర్లు నాటు సారా పట్టివేత

సీతంపేట :మండలంలో వలగజ్జి సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలపై 105 లీటర్లు నాటు సారాతో రవాణా చేస్తుండగా పోలీసులను చూసి ద్విచక్ర వాహనాలను, నాటు సారాను వదిలేసి పారిపోవడంతో స్థానిక ఎస్సై ఎ.నీలకంఠరావు వీటిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే మర్రిగూడలో సారా విక్రయిస్తుండగా 15 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు.దీనిపై ఎస్సై నీలకంఠ రావు కేసు నమోదు చేశారు

మహిళ అదృశ్యం

వీరఘట్టం: మండలంలోని పనసనందివాడకు చెందిన జి.ఉదయ అదృశ్యమైనట్లు స్థానిక ఎస్ఐ ఎం.వెంకటరమణ శుక్రవారం తెలిపారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆమె ఆచూకీ లభిస్తే 6309990873 నెంబర్ కు ఫోన చేయాలని సూచించారు.